| Article Date | Headline / Summary | Publication |
|---|---|---|
| 12 Apr 2026 | Timely Renewal of Health Insurance Policy to Avail Benefits | Andhra Prabha |

# ప్రయోజనాలు పొందేందుకు సకాలంలో హెల్త్ పాలసీ రెన్యూవల్ కీలకం



**ముంబై:**చాలా మంది పాలసీదారులు హెల్త్ పాలసీ విషయంలో సకాలంలో రెన్యూవల్ చేసుకోరు. గడువుదాటిన తరువాత చాలా మంది రెన్యూవల్ చేసుకుంటు ఉంటారు. ఇలాంటి సమస్య చాలా మంది పాలసీదారులు ఎదుర్కొంటారు. రెన్యూవల్ సమయంలో ఇతర బాధ్యతల మూలంగా ఈ సమస్య వస్తుంది. చిన్నపాటి ఆలస్యం కూడా పాలసీ నుంచి పొందాల్సిన ప్రయోజనాలను ప్రభావితం చేస్తాయని బజాజ్ జనరల్ ఇన్సూరెన్స్ లిమిటెడ్ ఎండీ, సీఈఓ డాక్టర్ తపన్ సింఘేల్ అభిప్రాయపడ్డారు. రెన్యూవల్ సమయాలు, కొనసాగింపు నిబంధనలు అర్ధం చేసుకోవడం ముఖ్యమన్నారు.

చాలా వరకు హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీల్లో రెన్యూవల్ గడువు ముగిసిన తరువాత గ్రేస్ పీరియడ్ ఉంటుంది. ఈ సమయంలో రెన్యూవల్ ప్రీమియం చెల్లిస్తే, అప్పటి వరకు ఆర్జించిన పాలసీ ప్రయోజనాలను కోల్పోకుండా కొనసాగించవచ్చని తపన్ సింఘేల్ వివరించారు. భారత బీమా నియంత్రణ, అభివృద్ధి సంస్థ(ఐఆర్డీఏఐ) చిన్నపాటి ఆలస్యాలకు పాలసీదారులకు జరిమానాలు విధించకుండా ఉండేందుకు ఈ గ్రేస్ పీరియడ్‌ను తీసుకువచ్చింది. నెలవారీ ప్రీమియం ఉన్న పాలసీలకు 15 రోజులు, త్రైమాసిక, అర్ధ సంవత్సరం, వార్షిక రెన్యూవల్ చేసే పాలసీలకు 30 రోజులు గ్రేస్ పీరియడ్ ఉంటుంది. పాలసీదారులు ఈ గడువులోగా ప్రీమియం చెల్లిస్తే పాలసీ యాక్టివ్‌గా ఉంటుంది. అన్ని ప్రయోజనాలను పొందవచ్చు. గ్రేస్ పీరియడ్ ముగిసిన తరువాత కూడా ఈ కాలంలో ఎలాంటి క్లెయిమ్‌లు చేయకపోతే పాలసీని కొనసాగించ్చమని పాలసీ జారీ చేసిన సంస్థను కోరవచ్చు. దీన్ని కొనసాగించేందుకు ఇన్సూరర్ డిక్లరేషన్, లేదా కొత్త పాలసీ ప్రపోజల్ ఫారాన్ని కోరవచ్చు.

గ్రేస్ పీరియడ్‌లో రెన్యూ చేసుకుంటే పాలసీ యథాతథంగా కొనసాగుతుంది. ఎందుకంటే ముందు నుంచి ఉన్న ఆరోగ్య పరిస్థితులు, ప్రసూతి ప్రయోజనాలు, నిర్ధిష్ట చికిత్సల కోసం వర్తించే వేచి ఉండే కాలాలను పూర్తి చేసి ఉంటారు. అదనంగా నో క్లెయిమ్ బోనస్, లేదా క్యుములేటివ్ బోనస్ వంటి ఇప్పటికే పొందిన ప్రయోజనాలు సురక్షితంగా ఉంటాయి. గ్రేస్ పీరియడ్ లో రెన్యూల్ చేసుకోవడం ద్వారా దీర్ఘకాలిక హెల్త్ ఇన్సూరెన్స్ ప్రయోజనాలను కోల్పోకుండా సులభంగా కొనసాగించవచ్చు. ఇలాంటి సమయాల్లో క్లెయిమ్‌లను ఎలా పరిగణిస్తారో అర్ధం చేసుకోవడం ముఖ్యం. గ్రేస్ పీరియడ్ మీకు నిరంతరాయ ప్రయోజనాల కోసం హామీ ఇస్తున్నప్పటికీ, రెన్యూవల్ ప్రీమియం చెల్లించే వరకు కవరేజ్ పూర్తిగా అమల్లో ఉందని పరిగణించబడు. గ్రేస్ పీరియడ్‌లో ఏదైనా వైద్య ఖర్చులు వచ్చినా, మీరు బాకీ ఉన్న ప్రీమియం చెల్లించి పాలసీని పునరుద్ధరించిన తరువాతే క్లెయిమ్ ప్రాసెస్ చేస్తారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని వీలైనంత త్వరగా రెన్యూవల్ చేయించుకోవడం మంచిదని ఆయన సూచించారు.

నిర్ణీత గ్రేస్ పీరియడ్‌లో ప్రీమియం చెల్లించకుంటే పాలసీ ల్యాప్స్ అవుతుంది. ఇది సంవత్సరాలుగా మీరు కూడబెట్టిన విలువను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. ల్యాప్స్ అయిన పాలసీని మళ్లీ అమల్లోకి తీసుకు వచ్చే ప్రక్రియ ఆటోమేటిక్‌గా జరగదు. మంచి ఆర్ధిక క్రమశిక్షణలో భాగంగా ప్రతిపాలసీదారు తన పాలసీ డాక్యుమెంట్‌లో పేర్కొన్న రెన్యూవల్ నిబంధనలను ముఖ్యంగా గ్రేస్ పీరియడ్ వ్యవధిని తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలి. గడువు తేదీకి ముందుగానే ఇన్సూరెన్స్ సంస్థను సంప్రదించి రెన్యూవల్ చేసుకోవడం మంచిది.